***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : నవంబర్ 24, 2016**

## నోట్ల రద్దుకు వ్యతిరేకంగా ఈ నెల 28న రాస్తారోకో, పికెటింగ్‌లను జయప్రదం చేయండి

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే వరకు పాత 500, 1000రూపాయల నోట్లను అనుమతించాలని, సామాన్య ప్రజలను కష్టాలపాలుజేస్తున్న కేంద్ర ప్రభుత్వ పెద్దనోట్ల రద్దు నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 28న రాష్ట్ర వ్యాపితంగా రాస్తారోకోలు, పికెటింగ్‌లు నిర్వహించాలని వామపక్షాలు పిలుపునిస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల దేశ ప్రజలు ముఖ్యంగా పేద వర్గాలవారు తీవ్ర వేదనను అనుభవిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్దనోట్ల రద్దుతో రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర అసంఘటితరంగ కార్మికులు, చిల్లర వర్తకులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు నోట్ల రద్దుతో సమస్యలెదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు పాత 500, 1000 రూపాయల నోట్లను చలామణి అయ్యేలా అనుమతించాలనే ప్రధాన డిమాండ్‌తో నవంబర్ 28న జరుగుతున్న రాస్తారోకోలను పికెటింగ్‌లు జయప్రదం చేయాలని వామపక్షాలు కోరుతున్నాయి. ఈ నిరసన కార్యక్రమాల్లో ప్రజాతంత్రవాదులంతా పాల్గొనాలని వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| **(పెనుమల్లి మధు)** | **(కె.రామకృష్ణ)** | **(వై.సాంబశివరావు)** |
| సిపిఐ(యం) | సిపిఐ | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)** | **(యం.వెంకటరెడ్డి)** | **(బి.బంగార్‌రావ్)** |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్)లిబరేషన్ |
| **(బి.ఎస్. అమర్‌నాథ్)** | **(పి.వి.సుందరరామరాజు)** | **(జానకి రాములు)** |
| యస్‌యుసిఐ(సి) | ఫార్వర్డ్‌బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |